ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -166 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

## అమెరికా వెళ్లాలనుకునే వారికి షాక్..

హెచ్-1బీ వీసా వార్షిక ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ కీలక ప్రకటన

సంపన్నుల కోసం మిలియన్ డాలర్ల 'గోల్డ్ కార్డ్' వీసా

నిర్ణయంపై ఇంకా స్పందించని అమెజాన్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు




# ఇతర దేశాలపై ఆధారపడొద్దు

హెచ్1బీ వీసా ఫీజు పెంపు... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

పరాధీనతే మన నిజమైన శత్రువు అన్న ప్రధాని మోదీ

ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం అని స్పష్టం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)** భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...



# రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా..!

## మాచర్లలో స్వచ్ఛాంద్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

చెత్తపన్ను తొలగించమే కాదు..

రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా

**పల్నాడు, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారుమిగతాది 2లో...



# నేను మళ్లీ చెబుతున్నా మన మోదీ బలహీన ప్రధాని

అమెరికా హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం

ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ

లక్ష డాలర్లకు చేరిన వార్షిక ఫీజుతో భారతీయులపై పెను భారం

మోదీ-ట్రంప్ స్నేహం వట్టిదేనని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు



2లో.

# జిల్లాల్లో కోర్టులకు మౌలిక వసతులు కల్పిస్తాం

సిబ్బంది నియామకాలు చేపడతాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్‌తో సమావేశం



**హైదరాబాద్ సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో ప్రాధాన్యతా క్రమంలో వివిధ జిల్లాల్లో కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు.మిగతాది 2లో...

# ప్రకృతి పండుగ బతుకమ్మ

పూలను పూజిస్తూ.. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే గొప్ప పండుగ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి

శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సురేఖ, సీతక్క

నేడు వరంగల్‌లో పారంభ వేడుకలు - పాల్గొననున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క, జూపల్లి

**హైదరాబాద్ సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పూలను పూజిస్తూ ప్రకతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు, ఆడపడుచుల ఔన్నత్యా నికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని తెలిపారు.మిగతాది 2లో...



# వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

: మంత్రి నారా లోకేశ్



2లో.

తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ

దొంగతనం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపణ

మాజీ సీఎం జగన్, భూమనపై లోకేశ్ ఫైర్

దోచిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆరోపణ

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ

బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు

23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ

అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):)**:మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గాను మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు,



నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో మిగతాది 2లో...

# మారిన పనివేళలు..

ఏపీ అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

ఉద్యోగుల పని గంటలు రోజుకు 10కి పెంపు



2లో.

# ఇతర దేశాలపై ఆధారపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని, 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించకుండా, విదేశీ నౌకలకు అద్దె చెల్లించడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. దీనివల్ల దేశంలో షిప్పింగ్ రంగం పూర్తిగా కుప్పకూలిందని, 90 శాతం వాణిజ్యం కోసం విదేశీ నౌకలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు.
"ప్రపంచవ్యాప్తంగా సరుకు రవాణా కోసం విదేశీ షిప్పింగ్ సంస్థలకు భారత్ ఏటా దాదాపు రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో దాదాపు సమానం" అని మోదీ వివరించారు. అమెరికా ఇటీవల హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం, భారత దిగుమతులపై సుంకాలు కొనసాగించడం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మారిన పనివేళలు..

## ఏపీ అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

,సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)

ఏపీలోని దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పనివేళలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రోజువారీ పని గంటలను పెంచుతూ, మహిళలకు రాత్రి షిఫ్టులకు అనుమతినిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు-2025', 'ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు-2025'లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సభలో ప్రవేశపెట్టగా, అవి ఆమోదం పొందాయి. కొత్త నిబంధనల ప్రకారం, దుకాణాలు మరియు ఇతర సంస్థల్లో రోజువారీ పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీలలో ప్రస్తుతం ఉన్న 9 గంటల పని సమయాన్ని కూడా 10 గంటలకు సవరించారు. అయితే, వారానికి మొత్తం పని గంటల పరిమితిని 48 గంటలుగానే యథాతథంగా కొనసాగించారు. దీంతో పాటు ఉద్యోగుల ఓవర్‌టైమ్ పరిమితిని కూడా గణనీయంగా పెంచారు. గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్‌టైమ్ పరిమితిని ఇప్పుడు 144 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.
ఈ కొత్త సవరణల్లో భాగంగా మహిళల రాత్రిపూట షిఫ్టులపై ఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమ అంగీకారంతో రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కూడా విధుల్లో పాల్గొనవచ్చు. అయితే, రాత్రి షిఫ్టులలో పనిచేసే మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రతతో పాటు ఇంటి నుంచి కార్యాలయానికి సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యాలదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది.
ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగులకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం తప్పనిసరిగా ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్న సంస్థలకు కొన్ని నిబంధనల నుంచి మినహాయింపులు కల్పించినప్పటికీ, కీలకమైన భద్రతా నియమాలను మాత్రం తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# నేను మళ్లీ చెబుతున్నా మన మోదీ బలహీన ప్రధాని

### అమెరికా హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం

### ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)

అమెరికా తీసుకున్న హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం ఇప్పుడు భారత్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పరిణామంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మళ్లీ చెబుతున్నా... భారత్‌కు ఒక బలహీన ప్రధాని ఉన్నారంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచడం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులేనని పేర్కొంటున్న ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన పోస్టుకు జత చేశారు. 2017 జులై 5న కూడా తాను ఇదే విధంగా "భారత్‌కు బలహీన ప్రధాని ఉన్నారు" అని చేసిన పాత పోస్టును ఆయన గుర్తుచేశారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 71 శాతం హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుంది. గతంలో 1,700 నుంచి 4,500 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని అరికట్టి, దేశీయ అమెరికన్లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుబట్టింది. కాంగ్రెస్ ఎంపీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "ఒకవైపు ట్రంప్‌తో గొప్ప స్నేహం అంటారు, మరోవైపు భారతీయులపై ఇలాంటి భారం మోపుతున్నారు. ఆయన తనను తాను రాజులా భావిస్తున్నారు" అని విమర్శించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ, "మోదీకి స్నేహితుడినని చెప్పుకుంటూనే అమెరికా శత్రువులా ప్రవర్తిస్తోంది. చాబహార్ పోర్టుపై ఆంక్షల నుంచి భారత వస్తువులపై 50 శాతం టారిఫ్‌ల వరకు అన్నీ మనకు వ్యతిరేకంగానే ఉన్నాయి" అని ఆరోపించారు. హెచ్-1బీ వీసా అనేది అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి అనుమతించే ఒక వర్క్ పర్మిట్. ఏటా 85,000 వీసాలను జారీ చేస్తుండగా, తాజా నిర్ణయం భారతీయ టెకీలపై, వారిని నియమించుకునే అమెరికన్ టెక్ కంపెనీలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.

# ప్రకృతి పండుగ బతుకమ్మ

ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబురాలను ఆట పాటలతో అందరూ వైభవంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనీ, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.
తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ చిహ్నమనీ, అస్తిత్వానికి ప్రతిరూపమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సామూహిక జీవనానికి, ఐకమత్యానికి, సంఘటిత శక్తికి ప్రతీక మన బతుకమ్మ పండుగ నిలుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతిమాత బతుకమ్మ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ఔషధ గుణాలుంటా యనీ, తీరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఆడబిడ్డ ల ఆత్మగౌరవ అడ్డా అయిన ఓరుగల్లు గడ్డమీద బతుకమ్మ సంబురాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయనీ, ఆరంభ వేడుకల్లో తనతో పాటు ఇతర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క పాల్గొం టారని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. మహిళ లకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని ప్రకటించారు.

## జిల్లాల్లో కోర్టులకు మౌలిక వసతులు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగాఉందన్నారు. రాష్ట్రం లో న్యాయ వ్యవస్థకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన, న్యాయస్థా నాల్లో సిబ్బంది నియామకం వంటి అంశాలపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ముఖ్యంగా కొత్త జిల్లాల్లో కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతోపాటు అవసరమైన మేరకు సిబ్బంది నియామకాలను చేపట్టాలని జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ సూచించారు. ఈ అంశాలకు సంబంధించి పలు ప్రతిపాదన లను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. వీటిపై సీఎం రేవంత్‌రెడ్డి పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ శావిలి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్ రెడ్డితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హెచ్-1బీ వీసా ఫీజు లక్ష డాలర్లు

## అమెరికా వెళ్లాలనుకునే వారికి షాక్..

## హెచ్-1బీ వీసా వార్షిక ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)

అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులకు జారీ చేసే హెచ్-1బీ వీసా వార్షిక ఫీజును ఏకంగా 100,000 డాలర్లు (సుమారు రూ. 83 లక్షలు)కు పెంచుతూ నిన్న ఒక కీలక ప్రకటనపై సంతకం చేశారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం 215 డాలర్లుగా ఉండటం గమనార్హం. దీంతోపాటు, అమెరికా పౌరసత్వం పొందేందుకు మార్గం సుగమం చేసే 'గోల్డ్ కార్డ్' వీసాను కూడా ఆయన ప్రవేశపెట్టారు. దీనికోసం వ్యక్తులు మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.
కాంగ్రెస్ ఆమోదం లేకుండా తీసుకున్న ఈ నిర్ణయాలు కోర్టులో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కోవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలపై వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ "అన్ని పెద్ద కంపెనీలు ఈ నిర్ణయానికి మద్దతుగా ఉన్నాయి. కంపెనీలు ఇకపై అమెరికన్లకు శిక్షణ ఇస్తాయి. ఒకవేళ అత్యంత నైపుణ్యం కలిగిన ఇంజనీర్‌ను తీసుకురావాలనుకుంటే వారు హెచ్-1బీ వీసా కోసం ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించవచ్చు" అని వివరించారు.



ఈ మార్పు వల్ల ఏటా జారీ చేసే 85,000 వీసాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### సంపన్నుల కోసం 'గోల్డ్'.. 'ప్లాటినం' కార్డులు

హెచ్-1బీ ఫీజు పెంపుతో పాటు సంపన్నుల కోసం ట్రంప్ రెండు కొత్త వీసా కేటగిరీలను ప్రకటించారు. 1 మిలియన్ డాలర్ల ఫీజుతో 'గోల్డ్ కార్డ్' వీసాను ప్రవేశపెట్టారు. దీని ద్వారా అమెరికా పౌరసత్వానికి మార్గం సులభతరం అవుతుంది. కంపెనీలు తమ ఉద్యోగుల కోసం స్పాన్సర్ చేయాలంటే 2 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, 5 మిలియన్ డాలర్ల ఫీజుతో 'ట్రంప్ ప్లాటినం కార్డ్' కూడా అందుబాటులోకి రానుంది. ఈ కార్డు కలిగిన వారు అమెరికాలో 270 రోజుల వరకు ఉన్నప్పటికీ, విదేశీ ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. అయితే ప్లాటినం కార్డ్‌కు కాంగ్రెస్ ఆమోదం తప్పనిసరి అని లుట్నిక్ తెలిపారు.

### నిపుణుల నుంచి తీవ్ర విమర్శలు

ట్రంప్ నిర్ణయాలపై బైడెన్ ప్రభుత్వంలో పనిచేసిన ఇమ్మిగ్రేషన్ అధికారి డౌగ్ రాండ్ తీవ్రంగా స్పందించారు. "ఇది పూర్తిగా చట్టవిరుద్ధమైన, హాస్యాస్పదమైన చర్య. ఇది నిజమైన విధానం కాదు, కేవలం వలస వ్యతిరేకులను సంతృప్తి పరచడానికే" అని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయం కోర్టులో నిలబడదని ఆయన జోస్యం చెప్పారు. మరోవైపు, అమెజాన్, యాపిల్, గూగుల్, మెటా వంటి టెక్ దిగ్గజాలు ఈ విషయంపై తక్షణమే స్పందించలేదు. సాధారణంగా హెచ్-1బీ వీసాలను టెక్ కంపెనీలు అధికంగా వినియోగించుకుంటాయి. అమెజాన్, టాటా కన్సల్టెన్సీ, మైక్రోసాఫ్ట్, యాపిల్, గూగుల్ వంటి కంపెనీలు ఈ వీసాలపై వేలాది మంది ఉద్యోగులను నియమించుకుంటున్నాయి. తాజా నిర్ణయం ఈ కంపెనీలపై, ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

### : మంత్రి నారా లోకేశ్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

# రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా..!

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా




వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు. మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు-ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన గౌరవాన్ని మరింత పెంచింది. మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న



ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాదించింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముటి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు. తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణినికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు.

# శ్రీ సాయి మేధ విద్యాలయంలో ఇన్వెస్టిచర్ సెర్మనీ







**తాండూరు సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు జవాబుదారితనం పాటించేలా తయారు చేయాలని పెరుమాళ్ల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, శ్రీ సాయి మేధ విద్యాలయ కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణం శివాజీ చౌక్ లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో విద్యార్థులకు నాయకత్వ బాధ్యతల అప్పగింత (ఇన్వెస్టిచర్ సెర్మనీ)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ పీపుల్ లీడర్ (విద్యార్థి, విద్యార్థిని) క్లబ్ జనరల్ సెక్రెటరీ, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఆరోతరగతి నుంచి పదో తరగతి వరకు (గ్రీన్, రెడ్, ఎల్లో, బ్లూ) గ్రూపుల కెప్టెన్లను ఎన్నుకోగా వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావం, చిత్తశుద్ధితో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రపంచానికి నైతికత, దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమన్నారు. పాఠశాలలో విద్యార్థినీవిద్యార్థులకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవుల కోసం ఎన్నికలు పెట్టి.. మరోవైపు చట్టసభలకు ప్రజాప్రతినిధులకు ఎన్నుకున్నట్టుగా ఎన్నికల పోలింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్యంగా, విద్యార్థి కౌన్సిల్‌లో ఎన్నుకోబడిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నాయకత్వం అంటే కేవలం అధికారం కాదు, సేవ చేయడమన్నారు. పదవి బాధ్యతలు తీసుకున్న విద్యార్థులు సహ విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు చక్కటి మార్గనిర్దేశం చేసి, వారిలోని నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదాని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మంజుల రెడ్డి, కల్పన, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికల్ పోస్ట్ ఆఫీస్ నుండి నెలకు రెండు కోట్లు ఆసరా పింఛన్లు పంచుతున్న కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రాయికల్ మొదటి స్థానం

## - సబ్ పోస్ట్ మాస్టర్ బి రాజు





**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 20,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఆసరా పింఛన్లు పింఛన్లు రెండు కోట్లు పంచుతున్నామని రాయికల్ సబ్ పోస్ట్ మాస్టర్ బి రాజు తెలిపారు రాయికల్ మండలంలో ప్రతి గ్రామంలో మా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఉన్నారని మానిటరింగ్ చేస్తూ అవకతకాలు జరగకుండా చుస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారుప్రపంచంలోనే భారతీయ పోస్టు ఎంతో అత్యున్నత సేవలు అందిస్తుందని మా పోస్ట్ ఆఫీస్ లో అనేక పథకాలు ఉన్నాయని సుకన్య ఇన్సూరెన్స్ డైలీ కలెక్షన్ అనేక పథకాలు ఉన్నాయని పోస్ట్ ఆఫీస్ అన్నది బ్యాంకు మాదిరీగా ఇప్పుడు అందరు ఉపయోగించుకోవాలని రాయికల్ మండలంలో 25 మంది మా సిబ్బంది పనిచేస్తున్నారని రాయికల్ సబ్ పోస్ట్ ఆపీస్ రాయికల్ పట్టణము లో నలుగురితో సమయనా సేవలు అందిస్తున్నామని ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని భారత ప్రభుత్వం రిజిస్టర్ పోస్టు బంధు చేసి%శీ%దని అనుకున్నారు కానీ ఇంతవరకు మాకు ఎలాంటి భారత ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రాలేదని యధావిధిగా రిజిస్టర్ సేవలు అందిస్తున్నామని రాయికల్ సబ్ పోస్ట్ మాస్టర్ బి రాజు తెలిపారు

# ఏడుపాయల వన దుర్గ మాత ఉత్సవాలకు ఆహ్వానం పలికిన ఆలయ సిబ్బంది



**( రిపబ్లిక్ న్యూస్ మెదక్ జిల్లా బ్యూరో**
మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల లో కొలువై ఉన్న శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 వ తేదీ నుండి 02.10.2025 వరకు వన దుర్గ భవాని అమ్మవారి కి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఏడుపాయల దుర్గామాత ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రధాన పూజారి శంకర్ పంతులు ఆహ్వానించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను ఆలయ అధికారులు వేదపండితులు ఆశీర్వదించి ఆహ్వాన పత్రికను అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.
సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి.

శివసాగర్ కరస్పాండెంట్ కిరణ్ కుమార్

# వైభవంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ డైరెక్టర్ సతీష్
- సంప్రదాయ దుస్తులతో ఆడి, పాడిన విద్యార్థులు ఉపాధ్యాయులు
- ఆకట్టుకున్న నరకాసురుని బొమ్మ దహనం







**తాండూరు సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా తాండూర్ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో ముందస్తుగా బతుకమ్మ, దసరా సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. చిన్నారులు, ఉపాధ్యాయులు పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. 20 అడుగుతో చేసిన బతుకమ్మ , అలాగే నరకాసురుని బొమ్మ దహనం అందర్నీ ఆకట్టుకున్నాయి. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే పూలను పూజించే గొప్ప సంస్కృతీ, సంప్రదాయాలు తెలంగాణ ప్రజల సొంతమని, బతుకమ్మ పండుక తెలంగాణ సంస్కృతికి ప్రతీకని అన్నారు.
సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయం తమ కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ అని అన్నారు. ప్రతి పండుగను విద్యార్థులకు మన సాంస్కృతిని తెలియజేసే విధంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శివసాగర్ హైస్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు




తాండూరు సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)
మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శివసాగర్ హై స్కూల్ కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్ ఉదయ్ శంకర్ పటేల్ అన్నారు. శనివారం తాండూర్ పట్టణంలోనీ శివసాగర్ హై స్కూల్ లో విద్యార్థులు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా తీరొక్క రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ డైరెక్టర్ ఉదయ్ శంకర్ పటేల్ మాట్లాడుతూ మాట్లాడుతూ....తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ నిలుసుందన్నారు. మన సంస్కృతి గొప్పదని, ప్రకృతితో ముడిపడిన బంధానికి బతుకమ్మ వేడుకలు ఒక ప్రతీకగా నిలుస్తాయని వివరించారు. ఆనందంగా జరుపుకునే పండుగల్లో బతుకమ్మ ఒకటని, తీరు తీరు పూలతో 9 రోజులు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణ విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో"ముందస్తు " బతుకమ్మ వేడుకలు





**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణం విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దసరా,బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినులందరూ ఎంతో ఉత్సాహంతో బతుకమ్మ పాటలకు వివిధ రకాల స్టెప్పులతో కేరింతలు కొడుతూ చూపరులను అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ గారు మాట్లాడుతూ సెప్టెంబరు,అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగ దినాలుఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయికలతో నిండిపోతుంది. ఈ పండుగలలో ఒకటి 'బతుకమ్మ పండుగ', మరియొకటి దసరా విజయ దశమి. అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. అలాగే రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. “”బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో “అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు. ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో” పాటల వెనుక ఉండే మర్మం ఇదే అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్సర్, షారూ,రజిత ,సంజన, ఇందుజ, మంజుల, శ్రీజ, సౌజన్య,నిహారిక, కవిత , స్రవంతి, సాయిహర్ష, మమత,అనూష విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్గి పాఠశాల లో ఘనంగా బతుకమ్మ వేడుకలు







**బషీరాబాద్ సెప్టెంబర్ 20( ప్రజా రిపబ్లిక్ )**
బషీరాబాద్ మండలం జీవన్గి ఉన్నత పాఠశాల లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరొక్క పూలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో గౌరమ్మను పూజించారు. పూలను పూజించే సంస్కృతి సాంప్రదాయాలు కేవలం తెలంగాణ సొంతమని, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికా అని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయకుమార్, వెంకటరామిరెడ్డి,శ్రీధర్ రెడ్డి మొగులప్ప, సురేష్ బాబు, జనార్ధన్, సలీం, వనితరాణి, నస్రిన్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా గడిచిన 24 గంటల్లో జిల్లాలో విస్తృత తనిఖీలు

**బహిరంగ మద్యపానం చేస్తున్న వారిపై 55 కేసులో నమోదు**

**మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై చట్ట ప్రకారం చర్యలు**

**మోటార్ వాహన చట్టం ఉల్లంఘించిన 401 వారికి 2,09,030/- రూపాయల జరిమాన**

**బహిరంగ మద్యపానం, జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రోన్ నిఘా**





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ఎన్ఫోర్స్మెంట్ లో విస్తృతంగా నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటలలో నిర్మానుష్య ప్రదేశాలు, తోటలు, పట్టణ/ గ్రామ శివారు ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా, విస్తృత తనిఖీల ద్వారా 55 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో తనిఖీలు చేసి 06 నందిని అరెస్టు చేయడంతో పాటు 6150/- రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నాటు సారా నిర్మూలనలో భాగంగా నాటు సారా విక్రయదారులపై 01 కేసులు నమోదు నమోదు చేసి 102 (108ఏం.ఎల్ ) మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. గ్రామాలలో సారా విక్రయ దారులకు, ప్రజలకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలపై పోలీసు అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించుటలో భాగంగా మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 401 మందికి 2,09,030/-రూపాయల జరిమాన విధించడంతోపాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మంది పైన చట్ట ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయుచున్న 35 మందిని కనుగొని 3200/- రూపాయలు జరిమాన విధించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గ్రామసభలు నిర్వహించి గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసు వారిని సంప్రదించాలని వారు పరిష్కారం చూపిస్తారని తెలియజేశారు. అంతేకాక రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ నేరాలు బాల్యవివాహాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటి గురించి ప్రజలలో చైతన్యం కలిగించడం జరిగింది. జిల్లాలో ఎవరైన చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# కోర్విచేడ్ లో బతుకమ్మ సంబరాలు





**బషీరాబాద్ సెప్టెంబర్**
**( ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మండల్ కోర్విచేడ్ గ్రామం మరియు ఘని ప్రాథమిక పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పూలతో బతుకమ్మను గౌరమ్మను పూజించారు. ఆటపాటలతో విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, నాగరాజ్, జగదీష్, అనిల్ సుభాష్., జయశ్రీ, మౌనిక, నాజీయా తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్20 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర" కార్యక్రమం భాగంగా వత్సవాయి మండలంభీమవరం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, బాలింతలకు శ్రీమంతం నిర్వహించారు. విద్యార్థుల అవగాహన ర్యాలీలోనూ భాగమయ్యారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామం, పట్టణం శుభ్రంగా హరితంగా మారేందుకు ప్రజలంతా చైతన్య వంతులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర" ద్వారా ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు.
జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశా ప్రతి ఒక్కరూ శుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకుంటేనే ఈ కార్యక్రమం విజయవంతమవు తుందని, ఉద్యమంలా తీసుకుంటే నిజమైన స్వర్ణాంధ్ర గా మారుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతిరూపం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజలతో మమేకమై మానవత్వా నికి ప్రతిరూపంగా నిలిచిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక దుర్ఘటన ఘటనలో ఆర్థిక సహాయం అందజేసి హృదయాలను గెలుచుకున్నారు. కంచల గ్రామానికి చెందిన రామిరెడ్డి వివేక్ ప్యాంక్రియాటైటిస్ వ్యాధితో 42 రోజుల పాటు హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందినా ప్రాణాలను కోల్పోయాడు. చికిత్సకు 36 లక్షల వరకు ఖర్చు అయిన కుటుంబానికి అండగా నిలిచి, సౌమ్య తన సిఫారసుతో సీఎం సహాయ నిధి నుండి ?9,14,683 చెక్కును తండ్రి కొండలరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వం. ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. కుటుంబ పెద్ద రామిరెడ్డి కొండలరావు కన్నీటి పర్యంతమై "ఇలాంటి క్లిష్ట సమయంలో అండగా నిలిచిన సీఎం చంద్రబాబు కు, ప్రభుత్వ విప్ సౌమ్య కు జీవితాంతం రుణపడి ఉంటాము" అని స్పందించారు. అదేవిధంగా, అదే కార్యక్రమంలో చందాపురం గ్రామానికి చెందిన ఉన్నం నారాయణకు ?2,17,200, నందిగామకు చెందిన అనూషకు ?72,748 చెక్కులను కూడా అందజేశారు. ప్రజా సమస్యలకు అండగా నిలుస్తున్న తంగిరాల సౌమ్య మానవత్వపూరిత సేవలు స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నాయి.

## కోకో విజేతగా పుధిపట్ల పాఠశాల విద్యార్థులు



**చౌడేపల్లి సెప్టెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్**
కోకో విజేతగా పుదీపట్ల పాఠశాల విద్యార్థులు నిలచారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్ల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కోకో పోటీలు జరిగాయి. హెూరా హెూరి పోటీలలో భాగంగా పుదిపట్ల ప్రధమ స్థానం, మేకల చిన్నేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారు .అండర్ 14 విభాగంలో కోకో పోటీలు నిర్వహించారు. దీంతో ఇరువురి పాఠశాలల్లోనూ విద్యార్థులను అభినందించారు. కోకోలో మెలకువలు పాటించి విజయాన్ని సాధించిపెట్టిన విద్యార్థులను ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు. మేకల చిన్నేపల్లి పాఠశాలలో పందిళ్ళపల్లి కి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు వినయ్ కోకోలో ప్రతిభ కనబరిచినందుకు అతన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలకు చెందిన పీఈటీలు ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషణ్ మా కార్యక్రమాలు




**చౌడేపల్లి సెప్టెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ మా కార్యక్రమాలు నిర్వహించారు చింతమాకులపల్లి పిఎల్ కొత్తూరులో ఐసిడిఎస్ ఏసీడీపీఓ సుజాత సూపర్వైజర్ సులోచన ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ఏ కొత్తకోటలో సూపర్వైజర్ రాధా ఆధ్వర్యంలో పోషక విలువలను గురించి గర్భవతులు బాలింతలకు వివరించారు అదేవిధంగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .మహిళలు పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు ,బాలింతలు పాల్గొన్నారు.

## చందర్లపాడు మండలంలో దేవినేని వెంకటరమణ జయంతి వేడుక



**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)**తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో, మాజీ ఎమ్మెల్యే దేవినేని వెంకటరమణ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ లాల్ బహుదూర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, చందర్లపాడు మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, చందర్లపాడు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కట్టా అప్పారావు, సమన్వయ కమిటీ సభ్యుడు బొందల రామకృష్ణ, గుడిమెట్లఎత్తిపోతల పథకం అధ్యక్షుడు మన్నెం సాంబశివరావు, చందర్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా %ూజ% సెల్ ఉపాధ్యక్షుడు కస్తాల నూకయ్య, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ సైదా ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు శక్తి యాప్ వాట్సప్ సేవల పై అవగాహన.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 20)**
మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు మరియు శక్తి టీం బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మహిళా పోలీసు స్టేషన్ డిఎస్పి ఉపేంద్ర బాబు పర్యవేక్షణలో శక్తి టీం బృందాలు మహిళలకు, బాలికలకు పాఠశాల, కళాశాలలోవిద్యార్థినిలకు శక్తి యాప్, సైబర్ నేరాలు ,డ్రగ్స్, గుడ్ టచ్ %ఒ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ లపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఈరోజు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి టీం బృందాలు , ఈగల్ టీం పోలీసులు జన సంచారం ఉన్న ప్రాంతాలతో పాటు,పలు పాఠశాలల్లో విద్యార్థులకు డయల్ , 112, 1091,1098, 181,1930, శక్తి యాప్, మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. ఎక్కడైనా గంజాయి , డ్రగ్స్, మాదకద్రవ్యాల సేవించడం చూసినా విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు అందించాలన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్ %ఒ% బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు , మహిళలపై జరిగే నేరాల పై మరియు చట్టాల పై అవగాహన కల్పించారు.

## ఉల్లి రైతులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు అన్నివిధాలా కృషి చేస్తున్నారు..

### రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 20)**
కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్లరూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

## ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచినా చంద్రన్న

### ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 20, (రిపబ్లిక్ న్యూస్)**
ఎమ్మిగనూరు శాసనసభ్యులు మరియు పిఎసి సభ్యులు . డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోంది. ముఖ్యంగా ఉల్లిపాయ ధరల పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం పెద్ద శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలోనే ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లిపాయ పంటకు ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధిపొందనున్నారు. ఎన్నికల ముందు రైతులకు ఏడాదికి రూ. 20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పినట్లుగానే, ఇప్పటికే మొదటి విడతలో రూ.7 వేల రూపాయలు జమ చేయడం జరిగింది. దీని కోసం ప్రభుత్వం రూ. 3,700 కోట్లు ఖర్చు చేసింది. అంతేకాకుండా ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున కొనుగోలు ప్రారంభించడం జరిగింది. ఇది రైతు శ్రమకు గౌరవం ఇచ్చే చర్య. జగన్ రెడ్డి పాలనలో మాత్రం రైతులు తీవ్రంగా నష్టపోయారు. 2019 నుంచి 2024 మధ్య అనేకసార్లు ఉల్లిపాయ ధరలు కిలోకు రూ. 2%-%4 వరకు పడిపోవడంతో రైతులు రోడ్డెక్కిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్యలో ఉల్లిపాయ ధరలు దాదాపు 40% వరకు పడిపోయాయి. ఆ సమయంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు.
కానీ కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తుంది. రైతుల శ్రమకు గౌరవం ఇచ్చి, వారికీ న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోంది. రైతు అన్నదాతను కాపాడడం కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## డీఎస్సీ విజేతలకు సన్మాన కార్యక్రమం.




**కుప్పం రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 20:**స్థానిక మున్సిపాలిటీ పరిధి హాకింగ్స్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్.శబరినాథ్, ఎ. మోహన్ కుమార్ లు డీఎస్సీలో విజేతలుగా నిలిచారు. వీరిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ హఫీజ్ మాట్లాడుతూ లక్ష్యాలు అందరికీ ఉంటాయని కానీ కొందరు మాత్రమే ప్రణాళిక ప్రకారం లక్ష్యాన్ని చేరుకుని విజయం సాధిస్తారని తెలిపారు. నిత్యం శ్రమిస్తూ, సాధన చేసే వ్యక్తులు ఎక్కడైనా రాణిస్తారని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవడమే ప్రధాన కారణమని విద్యార్థులకు హితువు పలికారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, సేవా దృక్పథంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా విజేతలకు సూచించారు. అన్ని వృత్తుల కల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమని, అంకితభావంతో పనిచేసి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రిన్సిపాల్ షబ్బీర్ ఆకాంక్షించారు. ఒక ప్రణాళిక ప్రకారం, పట్టుదలతో, చక్కటి సాధనతో కృషి చేశామని, తాము పేదరికంలో అనుభవించిన గడ్డు పరిస్థితలే తమను విజయం వైపు తీసుకెళ్లిందని, శ్రమకు తగ్గ ఫలితం లభించిందని విజేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణాసింగ్ చౌహన్, కిండర్ గార్టెన్ కో ఆర్డినేటర్ శ్రీమతి నదియా, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చర్మకారుల పరిష్కారానికి ఉద్యమం

### ఏపీ సీవిపిఎస్ జిల్లా కార్యదర్శి సుమల ఆంతో ని



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 20, (రిపబ్లిక్ న్యూస్) :**
చర్మకారుల సమస్యల పరిష్కారానికై ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఆంధ్ర ప్రదేశ్ చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమల ఆంథోని తెలియజేశారు. శనివారం ఏపీ సివిఎస్ బృందం మంత్రాలయం మండల కేంద్రంలో పనిచేస్తున్న చర్మకార వృత్తిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ సివిఎస్ జిల్లా కార్యదర్శి సుమాల అంతోని, మాజీ జిల్లా అధ్యక్షులు హెచ్ జయరాజు, మండల నాయకులు వీరేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి జి అంజి, ఉపాధ్యక్షులు సురేష్ మాట్లాడారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్మకారుల పెన్షన్ ఆన్లైన్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. చర్మకార వృత్తిదారుల పెన్షన్ను 4వేల నుండి పదివేల కు పెంచి వృత్తి కేంద్రాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు. వృత్తిదారులందరికీ ఉచితంగా ఇస్తామన్న వృత్తి పరికరాల హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. ఎక్కడికక్కడ గ్రామస్థాయి సంఘ నిర్మాణం చేపట్టి సమస్యలు పరిష్కారం అయ్యేదాకా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు తెలియజేశారు.

## వసతి గృహం నుంచి చెప్పకుండా వెళ్ళిన మతిస్థిమితం లేని మహిళ

### - ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలన్న మహానంది ఎస్ఐ



**మహానంది, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
గోపవరం సమీపంలోని సెయింట్ ఆన్స్ దివ్యాంగ వయోజన వసతి గృహంలో ఉంటున్న 36 ఏళ్ల వయసు ఉన్న షేక్ ముబీనా శుక్రవారం ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్ళిపోయినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కర్నూలు లోని మహబూబ్ బాష కుమార్తె అయిన షేక్ ముబీనాకు మతిస్థిమితం సరిగా లేదన్నారు. గత కొంతకాలం నుంచి గోపవరం సెయింట్ ఆన్స్ మనో వికాస్ కేంద్రంలో ఉంటుంది అని అన్నారు. ముబీనా వెళ్లే సమయంలో ఆకుపచ్చ, తెల్లటి రంగు కలిగిన చుడీదార్, గులాబీ రంగు చున్నీ ధరించిందన్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే మహానంది ఎస్సై సెల్: 9121101093 నంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

# వాల్మీకుల సంక్షేమానికి టీజీవి కుటుంబం పాటుపడుతుంది.

### . టిడిపి వాల్మీకి విభాగం నాయకులు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 20)**
వాల్మీకుల సంక్షేమానికి టీజీవి కుటుంబం పాటుపడుతుందని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ రామాంజనేయులు, నాయకులు నంది మధు, దశరథ రామనామనాయుడు తదితరులు పేర్కొన్నారు. నగరంలోని కర్నూలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. కర్నూల్ నగరంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని తొలగించేందుకు మేయర్ బి.వై రామయ్య చేసిన ప్రయత్నం వెనక రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ల ప్రమేయం ఉందంటూ మొన్నటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన బేతం కృష్ణుడు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కర్నూల్ నగరంలో ఏర్పాటుచేసిన వాల్మీకి మహర్షి రాతి విగ్రహాన్ని తొలగించేందుకు నగర మేయర్ బి వై రామయ్య ప్రయత్నిస్తే దాని వెనుక రాష్ట్ర మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ల ప్రమేయం ఉందని ఎలా చెబుతారని ప్రశ్నించారు. కర్నూల్ నగరంలో కులమతాలు రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడంలో టీజీవి కుటుంబం



ఎంతో కాలంగా కృషి చేస్తుందని తెలియజేశారు . కర్నూల్ లో అన్ని సామాజిక వర్గాలతో పాటు వాల్మీకుల సంక్షేమానికి టీజీవి కుటుంబం పాటుపడుతుందని తెలియజేశారు . కర్నూలు ఎమ్మెల్యేగా నగరం అభివృద్ధితో పాటు రాష్ట్ర మంత్రిగా రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు టీజీ భరత్ అలుపెరుగని కృషి చేస్తున్నారని చెప్పారు. అలాంటి వారిపై బురద జల్లె ప్రయత్నం చేయడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. ఇలాంటి అవాస్తవ ప్రచారాలను వాల్మీకి సోదరి సోదరీమణులు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని తెలియజేశారు. కర్నూల్ నగరంలో ఎంతో మంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసిన ఘనత టీజీవి కుటుంబాన్నిదని, అలాంటి వ్యక్తులు వాల్మీకి మహర్షి లాంటి మహానుభావునీ విగ్రహాన్ని తొలగించేందుకు ఎందుకు ప్రయత్నిస్తారని తెలిపారు. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నవారు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు విషయంపై రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తో గాని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తో గాని ఏమైనా చర్చించారా అని ప్రశ్నించారు. ఒకవేళ చర్చించి ఉంటే వారు సంపూర్ణ సహకారం అందిస్తారు తప్ప విగ్రహాల తొలగింపు వంటి చర్యలను ప్రోత్సహించరని తెలిపారు. కర్నూల్ నగరంలో ఏ సంఘటన జరిగిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కు ఆపాదించడం పరిపాటిగా మారిందని, ఇలాంటి చర్యలను మానుకోవాలని సూచించారు. కర్నూల్ నగరం సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఈ నేపథ్యంలో ఆయనను రాజకీయంగా ఎదుర్కోలేక ఆయనకు సంబంధం లేని విషయాలను ఆపాదిస్తూ చెత్త రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. రామాయణంను రచించిన వాల్మీకి మహర్షి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో రాత్రికి రాత్రి రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సహకారంతో అక్టోబర్ 7వ తేదీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను ఆహ్వానిస్తామని వెల్లడించారు.

# ప్రైవేట్ గోల్డ్ లోన్స్ సంస్థలో భారీ మోసం

## 13 తులాల బంగారం మాయం -రూ. 14 లక్షల విలువైన బంగారం స్వాహా

### గోల్డ్ లోన్ సంస్థలపై చర్యలు తీసుకోండి: బాధితులు

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజలు తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు ప్రైవేట్ గోల్డ్ లోన్స్ సంస్థలను ఆశ్రయిస్తుంటారు. బంగారును తాకట్టు పెట్టి తమ అవసరాల నిమిత్తం డబ్బులను తీసుకొని ఆ డబ్బుకు ప్రతినెల వడ్డీ రూపంలో చెల్లిస్తుంటారు. కస్టమర్లకు భరోసా ఇవ్వాల్సిన ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలు మోసాలకు పాల్పడుతున్నాయి. నమ్మిన గోల్డ్ లోన్ సంస్థలు మోసం చేస్తుండడంతో కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారాన్ని కోల్పోవలసి వస్తోంది. కొన్ని సందర్భాలలో గోల్డ్ లోన్ సంస్థలు కస్టమర్లకు గడువును ఇచ్చే క్రమంలో... మీకు కొద్ది రోజులు మాత్రమే గడువు ఉంది ఆ గడువులోపలే మీరు మీ బంగారాన్ని విడిపించుకోండి అని తెలియపరచి ... చివరికి గడువు ముగించిందని... తాకట్టు పెట్టిన బంగారానికి కొంత సొమ్ము ను కస్టమర్ల చేతిలో పెట్టి చేతులు దులుపుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలలో రాష్ట్రవ్యాప్తంగా కేజీల కొద్దీ కస్టమర్ల బంగారాన్ని యదేచ్ఛగా కాజేస్తున్నారు. వీటిపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాల అమాయక ప్రజలు మోసపోతున్నారు. కస్టమర్ల వేల తులాల బంగారంతో లక్షల డబ్బులను కొల్లగొడుతున్నాయి. దీంతో ఎదేచ్ఛగా మోసం చేస్తున్నా కూడా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీంతోబాధితులు ఎవరికి చెప్పుకోవాలంటూ వాపోతున్నారు. వీటిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం ఆవేదన.




రూ. 14 లక్షల విలువైన బంగారం స్వాహా చేసిన కనకదుర్గ ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థ

### 13 తులాల బంగారాన్ని ఇతర వ్యక్తులపై మార్చారు

#### తమకు న్యాయం చేయండి : బాధితుడు

నగరంలోని కనకదుర్గ ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలో శనివారం 13 తులాల బంగారం మాయం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు నలుగురు బ్యాంకు సిబ్బంది భారీ అక్రమాలకు పాల్పడ్డారు.బ్యాంక్ రీజినల్ మేనేజర్, సిబ్బంది కలిసి దాదాపు రూ. 15 లక్షల సొమ్ము స్వాహా చేసినట్లు వ్యక్తమౌతోంది. స్థానిక క్లాక్ టవర్ వద్ద రిలయన్స్ డిజిటల్ కాంప్లెక్స్ లో రెండవ అంతస్తు పై ఉన్న కనకదుర్గ ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలో శనివారం ఈ భారీ మోసం జరిగింది. కస్టమర్ కు బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎలాంటి సందేశం ఇవ్వకుండా గోపాల్ అనే వ్యక్తి బంగారు ఆభరణాలను వేరే వ్యక్తులపై మార్చి మోసం చేయడం జరిగింది. కస్టమర్ బ్యాంక్ ఉన్నతాధికారులను ఎన్నిసార్లు అడిగినా కూడా దాటవేస్తూ కాలాన్ని గడుపుతున్నారే తప్ప పరిష్కారం చూపలేదు. కనకదుర్గ ప్రవేట్ గోల్డ్ లోన్ సంస్థ రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది కలిసి గోపాల్ అనే వ్యక్తికి సంబంధించిన 13 తులాల బంగారాన్ని ఇతర వ్యక్తులపై మార్చారు. ఆ మార్చిన బంగారం తమదేనంటూ బాధిత వ్యక్తి తెలియపరిచారు. తమపై ఉన్న బంగారాన్ని ఇతరులపై మార్చి అన్యాయం చేశారంటూ వాపోతున్నారు. సంవత్సరానికి పైగా కాలం గడుస్తున్నా కూడా బ్యాంక్ సిబ్బందిలో ఎలాంటి చలనం లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. నగరంలోని కనకదుర్గ ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థకు ఉద్యోగులే పంగనామాలు పెట్టారు. కంపెనీ మేనేజర్, సిబ్బంది కుమ్మక్కై ఓ కస్టమర్ బంగారాన్ని నొక్కేశారు. దీంతో దాదాపు రూ. 14 లక్షల బంగారాన్ని స్వాహా చేసినట్లు తెలుస్తోంది. కంపెనీకి మస్కా కొట్టి బంగారాన్ని కొల్లగొట్టి లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్న మేనేజర్, సిబ్బంది పై కంపెనీ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# అక్రమ ఇసుక రవాణా కు

# కళ్లెం వేసిన ఎస్.ఐ విట్టల్ రెడ్డి

## గ్రామస్తులు ఫిర్యాదు తో నేనుసైతం అని రంగం లో దిగిన ఎస్సై

### పర్మిషన్ లు లేని ఇసుక ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ కు తరలింపు - యాలాల మండలం గోవిందరావు పేట్ లో సంఘటన



**యాలాల సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా యాలాల మండలం లో ఇసుక మాఫియా ఆగడాలు పెటరేగిపోతున్నాయి. మండల కేంద్రం లో గల గోవిందరావు పేట్,సంగేమ్ ఖుర్దా, దేవనూర్ గ్రామ శివారులలో ఇసుకాసురులు దండిగా ఇసుకను తోడేస్తున్నారు.గ్రామస్తులు తరలింపు ను అడ్డుకోగా రోజు వ్యవధిలోనే పర్మిషన్ ఉందంటూ ట్రాక్టర్ లను విడిపించుకు పోతున్నారు. ఇది నిత్యం జరిగేదే. అయితే గ్రామస్తుల ఆవేదన, పత్రికల కథనాలతో యాలాల నూతన (ఎస్.హెచ్.ఓ) ఎస్సై విట్టల్ రెడ్డి నేను సైతం ఒక్కడినే అంటూ ఒక్కడే బురదలో బైక్ పై వెళ్లి ఇసుకను తోడేస్తున్న ఇసుకాసురుల ట్రాక్టర్ లను జాప్తు చేశాడు. అక్కడ పర్మిషన్ లు లేకుండా నింపుతున్న రెండు ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ కు తరలించగా, ఖాళీగా ఉన్న మరికొన్ని ట్రాక్టర్ లు అక్కడ నుండి పరారయ్యాయి.
దింతో ఏకంగా ఎస్సై రంగలోకి దిగటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సై వెళ్లిన తీరు సోషల్ మీడియా లో వైరల్ అయ్యాయి..
దీనిపై ఎస్సై వివరణ అడగగా...
యాలాల మండలం లోని సంగేమ్ ఖుర్దా, దేవనూర్ గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను స్వయంగా పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందనీ తెలిపారు. శనివారం సంగేమ్ ఖుర్దు కక్రవేణి వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని టీ. ఎస్. 34 టీ. ఏ. 4861, టీ. ఎస్. 34 జి. 9932 నెంబర్ గల రెండు ట్రాక్టర్ లు వాగులో ఇసుకను నింపడానికి ప్రయత్నం చేస్తున్న సమయం లో పోలీస్ వారిని




ఇసుక ట్రాక్టర్లను జప్తు చేయడానికి వెళ్తున్న ఎస్ ఐ




చూసి పారిపోతుండగా పట్టుకొని స్టేషన్ కు తరలించినారు. అలాగే దేవనూర్ నుండి టీ. ఎస్. 34 టీ. ఏ. 2332, ట్రాలీ నెంబర్ ఏ. పి 28 యక్స్ 9345 నెంబర్ గల ట్రాక్టర్ ఇసుక నింపుకుని వెళుతుండగా పోలీసులను చూసీ అందులో ఉన్న ఇసుకను ఖాళీ చేసి పారిపోతుండగా పట్టుకుని అనుమతి పత్రాలు చూయించమని అడిగితే లేవని తెలుపగా అట్టి ట్రాక్టర్ ను కూడా పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగింది. ఇట్టి ట్రాక్టర్ లపై కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు.

## రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ దసరా ఉత్సవాలు





**రాయికల్ రురల్ సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ మరియు దసరా పండగలు ముందస్తు జరుపుకోన్నారు ఇందులో భాగంగా పాఠశాలలో ఆరడుగుల ఎత్తులో రకరకాల పూలు ఆకులతో బతుకమ్మను తయారు చేసి పాఠశాల ఆవరణలో బతుకమ్మను పెట్టి విద్యార్థులు బతుకమ్మ ఆడారు అనంతరం పట్టణంలోని రహదారి గుండా ర్యాలీ చేసి పలు కూడలు లలో విద్యార్థులు నృత్యాలు చేస్తూ కోలలు వేస్తూ చూపర్లను అలరించారువిద్యార్థుల సమక్షంలో పాఠశాల డైరెక్టర్ మహిషాసుర సంహారం చేయడం జరిగింది విద్యార్థులు మన తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ గొప్పతనం గురించి , దసరా పండుగ ప్రాముఖ్యత గురించి వివిధ భాషలలో స్పీచ్ లు ఇవ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు ప్రిన్సిపాల్ జె వేణుగోపాల్ రావు అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

### ముందస్తు బతుకమ్మ వేడుకలను జరుపుకున్న ఇటిక్యాల్ మోడల్ స్కూల్ విద్యార్థిని వై సాహిత్య ను సన్మానించిన ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్






**రాయికల్ రురల్ సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గురువారం జరిగిన జిల్లా స్థాయి ఉష్ కరాటే పోటీలో తెలంగాణ మోడల్ స్కూల్ ఇటిక్యాల విద్యార్థిని వై సాహిత్య 40 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిందని ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తెలిపారు అందుకు గాను ఈ రోజు విద్యార్థిని సన్మానించిన ప్రిన్సిపాల్ కె.సంతోష్ కుమార్, గ్రామ పెద్దలు, మరియు ఉపాధ్యాయుల బృందం ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్ మరియు కరాటే మాస్టర్ ప్రభాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్ మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కాటిపెల్లి గంగా రెడ్డి తదితరులు హాజరయ్యారు

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - హరి, ఎక్సైజ్ సీఐ చెన్నూర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
నిషేధిత గుడుంబా తయారీపై బెల్లం అమ్మకాలపై కఠిన చర్యలు తప్పవని చెన్నూరు ఎక్సైజ్ సీఐ హరి పేర్కొన్నారు. శనివారం రోజున కోటపల్లి మండలంలోని సిర్సా, ఆల్గామా గ్రామాల్లో టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ సిబ్బంది గుడుంబా స్థావరాలపై సామూహిక దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో గుడుంబా తయారు చేస్తున్న సిర్సా గ్రామానికి చెందిన ఆరె మహదేవ్, తిరుపతిలతో పాటు మరో ఆరుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని, 23 లీటర్ల గుడుంబా, 19వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. గుడుంబా తయారీపై బెల్లం అమ్మకాలపై గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఈ సంవత్సరంలో 2వందల 34కేసులు నమోదు చేసి 179మందిని బైండోవర్ చేయడంతో పాటు పలువురిపై పీడి యాక్టు అమలు చేశామని, నాటు సారా అమ్మిన రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హరి హెచ్చరించారు.

## జిల్లా చెస్ ఛాంపియన్‌షిప్‌లో మొదటి స్థానం సాధించిన కెపీఎస్ విద్యార్థి

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల ఎస్జిఎఫ్ గేమ్స్ లో భాగంగా జగిత్యాలలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్‌షిప్ లో వివిధ పాఠశాలల నుండి సుమారు 300 పైగా విద్యార్థులు పాల్గొనగా, కెపీఎస్ (కోరుట్ల పబ్లిక్ స్కూల్) విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. శ్రీకీర్తన (09,వ తరగతి) దాదాపు ఏడు రౌండ్స్ విజయంతంగా గెలిచి, జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి చెస్ ఛాంపియన్‌షిప్ కు ఎంపికయ్యారు. గోనే హసిని (09,వ తరగతి) జిల్లా స్థాయి 05,వ స్థానం సాధించగా, దృతిక బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రైజ్ పొందారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలు, మెమెంటోలు అందజేశారు. విద్యార్థులను అకాడెమిక్స్ తో పాటు ఆసక్తి ఉన్న రంగాలో ప్రోత్సహించడం వలన విద్యార్థులు మంచి పలితాలు సాధిస్తున్నారని కేపీఎస్ స్కూల్ కరెస్పాండంట్ గుజ్జెటి వెంకటేశ్ తెలిపారు. ఇది కేపీఎస్ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కేపీఎస్ కరెస్పాండంట్ గుజ్జెటి వెంకటేశ్, పీటీ టీచర్లు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.




## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో దసరా, ముందస్తు బతుకమ్మ వేడుకలు





**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శనివారం ముందస్తు దసరా, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థిని, విద్యార్థులు, మాతాజీలు తొమ్మిది రోజుల బతుకమ్మలను అద్భుతంగా తయారు చేశారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే చిరుతిళ్లు, జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాలను, ఆరోగ్యపరమైన ఫలాలు తినడం వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులు బతుకమ్మ రూపంలో తయారు చేసి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దసరా పండుగ గొప్పదనాన్ని పిల్లల పెయింటింగ్ ద్వారా, విద్యార్థులు దసరా నవరాత్రుల అమ్మవారి వేషధారణలతో విజయదశమి యొక్క గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేసేలా అమ్మవారి అలంకరణలో విద్యార్థినిలు అద్భుతంగా ప్రదర్శించారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాటలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం, ప్రబంధకారిణి కోశాధికారి నీలి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అభిజ్ఞ ఉన్నత పాఠశాల లో ఘనంగా బాలల బతుకమ్మ వేడుకలు




**మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** హత్నూర.మండల.దౌల్తాబాద్ గ్రామంలో అభిజ్ఞ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరొక్క పూలతో బతుకమ్మను అలంకరించారు విద్యార్థులు, తెలంగాణ.సాంస్కృతిక వేషధారణలు దరించి నృత్యాలు చేశారు విద్యార్థినిలు బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో గౌరమ్మను పూజించి ఆటపాటలతో చిందులు వేశారు పూలను పూజించే సంస్కృతి సాంప్రదాయాలు కేవలం తెలంగాణ,సొంతమని.బతుకమ్మ పండుగ తెలంగాణ,సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికా అని ఈ సందర్భంగా ప్రిన్సిపల్,ప్రశాంతి విద్యార్థులకు,వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు.విష్ణు విద్యార్థులు పాఠశాల యాజమాన్యం మరియూ డ్రైవర్లు.పాల్గొన్నారు

# గుత్తిలో అక్కినేని నాగేశ్వరరావు 102 వ జయంతి వేడుకలు

**గుత్తి సెప్టెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్**
అనంతపురం జిల్లా గుత్తి కోట సంరక్షణ సమితి మరియు నాగార్జున ఫ్యాన్స్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు సినిమా లెజెండ్ కీర్తిశేషులు అక్కినేని నాగేశ్వరావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.గుత్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలోని మిస్టర్ కే టీ హోటల్ లో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ అధ్యక్షతన జరిగిన అక్కినేని 102వ జయంతి వేడుకలకి ముఖ్య అతిథులుగా సమితి ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్ ప్రసాద్, రాష్ట్ర మాల సంఘం నాయకులు, చిరంజీవి ఫాన్స్ నాయకులు చిన్న వెంకటేష్, మిస్టర్ కే యజమానులు, కాశిం, దస్తగిరి, సమితి యువజన కన్వినర్ హెచ్. ఎమ్. జీలాన్ పాల్గొన్నారు. ఈ



రోజు మధ్యాహ్నం 1 గంటకు జరిగిన ఈ కార్యక్రమం లో సమితి సభ్యులు, అక్కినేని అభిమానులు, కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జయంతి వేడుకల్లో సమితి సభ్యులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దప్పు కళాకారుడు అంజన్ ప్రసాద్ ను, అక్కినేని కుటుంబ అభిమాని, నాగార్జున ఫాన్స్ జిల్లా నాయకులు దస్తగిరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరావు దాదాపు 60 సంవత్సరాలు తన నటనతో కోట్ల మంది అభిమానులను సంపాదించుకొన్నారని, తెలుగు సినిమా ప్రస్థానాన్ని ఖండాంతారాలు దాటించారాని పేర్కొన్నారు. వారి జయంతి వేడుకలు గుత్తి పట్టణం లో నిర్వహించడం చాలా అభినందనీయం అని అభిమానులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించే%శీ%దుకు అవకాశం ఇచ్చినందుకు మిస్టర్ కే యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సమితి సభ్యులు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు గిరి, సోషల్ మీడియా కన్వీనర్ శివ, సమితి సభ్యులు, అక్కినేని అభిమానులు హాజరైయ్యారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని శాంతినగర్ బోర్డు శనివారం శ్రీ వెంకటరమణ స్వామి బోర్వెల్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ప్రెసిడెంట్ దలవాయి పెద్ద మారెప్ప, వైస్ ప్రెసిడెంట్ దలవాయి వెంకటనారాయణ, సెక్రటరీ కదిరప్ప, జాయింట్ సెక్రెటరీ బెల్లపు కొండ వెంకటేశులు ,ట్రెజరర్లు కుమార్, బాల అంకన్న ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాకినాడలో ప్రమాదవశాత్తూ మృతిచెందిన మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ.3 లక్షల చెక్కును ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ , జిల్లా అధ్యక్షుడు వెంకట



శాంతినగర్ బోర్డులో బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

శివుడు యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ బోర్ వెల్స్ అసోసియేషన్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గత 19 సంవత్సరాలుగా అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తోందని, ఈ సహాయం కూడా దానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ వడ్డెర్లకు గనుల్లో 4 శాతం రాయితీ కల్పించిందని, భవిష్యత్తులో కూడా వడ్డెర్లకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ వన్నూరు, అంగన్వాడి పార్లమెంట్ అధ్యక్షురాలు దలవాయి రమాదేవి, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, మూర్తి, రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగభూషణం, నలబోలు మధు రాయల్, బోర్వెల్స్ అసోసియేషన్ సభ్యులు కిషోర్,చిన్న వెంకట వెంకటరాముడు, శ్రీనివాసులు, వెంకటేష్, పోల్లన్న. వై ,రమేష్ , రాము తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం .

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ .

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 20)**ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ల ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం.. బిజెపి శ్రేణుల సేవా పక్షోత్సవాలు

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 20,( రిపబ్లిక్ న్యూస్):-** బండిఆత్మకూరు మండలం, పెద్ద దేవులాపురం గ్రామంలో, ఏకశిలా అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం పరిధిలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని బిజెపి శ్రేణులు ప్రత్యేకంగా సేవా పక్షోక్షవాలు నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే సేవా పక్షోత్సవాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేయడం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా పక్షోక్షవాల ఇంచార్జ్ మేడా మురలీధర్, పక్షోక్షవాల



మండల కన్వీనర్ చింతా నాగేశ్వరరావు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని ఆలయ పరిసరాలు పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర శాఖ కమిటీ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు సూచన మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అలాగే దేశం అభివృద్ధిలో ఉంటుందని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కోకన్వీనర్లు, మీనిగ శ్రీనివాసరెడ్డి, ధనుంజయ రెడ్డి, బండ్ల పల్లి నాగేశ్వరరావు, కేతేపల్లి చంద్రశేఖర్, భాస్కర్ రావు, శివరాజ్ నాయక్, బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సీ పీ ఎస్ పాఠశాల లో బతుకమ్మ సంబరాలు





**బషీరాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా రిపబ్లిక్)** బషీరాబాద్ మండలంలోని సి పి ఎస్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పూలతో బతుకమ్మను గౌరమ్మను పూజించారు. ఆటపాటలతో విద్యార్థులు,గ్రామస్తులు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు,శోభా, అతిథిగా కె.అశ్విని పాల్గొని అలాగే దేవి, భవాని,సునీత, సోమ్ భాయ్ మరియు అంగన్వాడీ టీచర్,అయ్యా,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని సహాయ సహకారాలు కె. శ్రీకాంత్ అందించడం జరిగింది.

# మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా పదోన్నతులు కల్పన

## -జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురము జడ్పీ, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీరాజ్ వ్యవస్థలో పనిచేస్తున్న ఇద్దరు పరిపాలనాధికారులకు, ముగ్గురు విస్తరణాధికారులకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ శనివారం ఉత్తర్వులు అందజేశారు.చైర్ పర్సన్ ఛాంబర్ లోవారికి వి.జయరాములు యం.పి.పి గుమ్మఘట్ట, జి.శ్రీనివాసులు యం.పి.పి ఆమడగూరు, జి.ఆనంద్ బాబు యం.పి.పి రొద్దం, యం.శకుంతల యం.పి.పి ముదిగుబ్బ, యస్.కమలా బాయి యం.పి.పి గోరంట్ల కు, పదోన్నతుల స్థల నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడారు.పదోన్నతి పొందిన ఉద్యోగులు పంచాయితీ రాజ్ వ్యవస్థకు మంచి పేరు తీసుకువచ్చేలా మరింత భాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శివ శంకర్, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్బయ్య, సంభందిత సెక్షన్ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూమి కొనడానికి వస్తున్నావారికి పోలీసు వారి హెచ్చరిక

## :కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20రిపబ్లిక్ న్యూస్**




నారాయణఖే నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలో కొంత మంది %brokers%,రైతులు కలిసి ఎక్కడో లోయలో, గుట్టల్లో ఉన్న భూములను రోడ్ పక్కన ఉన్నట్లు చూపించి తక్కువ వస్తుంది అని అగ్రిమెంట్ చేసుకున్నారో మోసపోతారు,%passbook% మరియు డాక్యుమెంట్ ఉంది అని భూమి నీ చూడకుండా కొన్నారో చిక్కుల్లో పడుతారు, భూమి లొకేషన్ కరెక్ట్ ఉందో చూడాలి, గ్రామంలో వెరిఫై చేయాలి, రెవెన్యూ ద్వారా కొనే లొకేషన్ కరెక్ట్ ఉందో చూడాలి లేకుంటే తొందర పడి అగ్రిమెంట్ చేసుకొని అమౌంట్ ఇచ్చారో ఇబ్బందులు పడుతారు జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం.

# యస్వీ డిగ్రీ కళాశాలలో సాంకేతిక నైపుణ్యాల పై శిక్షణా కార్యక్రమం



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఏపీఐటిఏ , మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది పౌండేషన్ ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం విద్యార్థినీలకు సాంకేతిక నైపుణ్యాల పై శిక్షణా కార్యక్రమాలు గత ఆరు రోజులుగా నిర్వహించారు. అందులో భాగంగా చివరి రోజు ముగింపు కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాన్ని పొందడంలో సాంకేతిక నైపుణ్యాలు అనేవి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అయితే ప్రతి యొక్క విద్యార్థి సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం ముఖ్య అతిథిగా జీ. రాజగోపాల్ డి డి ఎం ఆంధ్రప్రదేశ్ ఐటి అకాడమీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని తెలియపరిచారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్రసాద్ ఏవో.ఏ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి యస్.సాయిరామ్, మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది పౌండేషన్ శిక్షణ అధికారులు వై.శ్రేణివాసరావు, వై.హరికుమార్ అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# నూతన అంగన్వాడీ భవన శంకుస్థాపన మరియు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండల పరిధిలోని చల్లగిద్ద తండా లో ఈరోజు నూతన అంగన్వాడీ భవన శంకుస్థాపన%డ% డ్రైనేజీ కాలువ మరియు ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డిఅనంతరం భవానీ అమ్మవారి దీక్షదారుల స్వాముల వారితో కలిసి బోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని భవానీ అమ్మవారి దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు రాణా ప్రతాప్,రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,పండిత్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వి.గురునాథ్,సురేష్ చౌహాన్,%జ%. రాజు,%అ%.కిషన్,%జ%.రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శ్రీకాంత్ రెడ్డి,మరియు చల్లగిద్ద తండా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లో ప్రసవం.

## కవలలకు జన్మనిచ్చిన తల్లి, బిడ్డలు తల్లి క్షేమం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20రిపబ్లిక్ న్యూస్**
కల్లేరు మండలం బిబిపేట్ గ్రామంలో ముక్తబాయి అనే మహిళకు 108అంబులెన్స్లో ప్రసవం జరిగింది.శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో, ఈఎంటి అరుణ్, డాక్టర్ కాశీరెడ్డి సహాయంతో అటెండర్ సాయంతో మగ, ఆడ కవలలకు జన్మనిచ్చింది. అనంతరం వారిని సిర్గాపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో చేర్పించారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎర్రగూడూరులో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం

**పాములపాడు సెప్టెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్:-** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎర్రగూడూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరాన్ని స్పెషల్ ఆఫీసర్-ఎంఎన్ యు. రాజు, మండల అభివృద్ధి అధికారి-ఎన్. చంద్రశేఖర్ లు పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా స్వస్థ్య నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందిఈ సందర్భంగా వైద్య నిపుణులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్-జి.మల్లికార్జున, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్- ముర్తుజాబీ, ఆరోగ్య కార్యకర్త- బి.సునీత రాణి, పంచాయతి కార్యదర్శి-







వినీల, అంగన్వాడి సూపర్వైజర్- లలిత ప్రభావతమ్మ, అంగన్వాడి వర్కర్లు- ఈశ్వరమ్మ,వెంకట లక్ష్మమ్మ, సుజాత, స్థానిక ఆశ కార్యకర్తలు మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి సీలింగ్ ఫ్యాన్స్ అందజేసిన నంద్యాల ఐఎంఏ

**మధుమణి చారిటబుల్ సొసైటీ సౌజన్యంతో15 వేల రూపాయల విలువ చేసే ఆరు ఫ్యాన్లు అందజేత**




**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎం సి హెచ్ బ్లాక్ లో రోగులు వేచి ఉండే హాల్ లో ఏర్పాటు చేయడానికి నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో మధుమణి నర్సింగ్ హోమ్, మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున 15 వేల రూపాయల విలువ చేసే ఆరు సీలింగ్ ఫ్యాన్లు శనివారం అందజేశారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి కి ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు, మధుమణి చారిటబుల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రభుత్వాసుపత్రి క్యాజువాలిటీ విభాగం దగ్గర అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లీశ్వరి ఐఎంఏ కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ తరపున చేపట్టే అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఎం సి హెచ్ ( తల్లి పిల్లల ఆసుపత్రి) భవనంలో రోగులు వేచి ఉండే స్థలంలో ఏర్పాటు చేయడానికి సీలింగ్ ఫ్యాన్లు అందజేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజల సౌకర్యార్థం సహకారం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష్ణ లతోపాటు ప్రభుత్వాసుపత్రి చిన్నపిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ అరుణ జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడిన ఉయ్యాలవాడ ఎస్ఐ రామిరెడ్డి

**డయల్ 100 కాల్ సమాచారంతో అప్రమత్తమైన జెసిబి సహాయంతో ప్రయాణికులను రక్షించిన ఎస్ఐ**





**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ నుంచి పులివెందులకు వెళ్తున్న పిఆర్ఎల్ ప్రైవేట ట్రావెల్స్ బస్సు శనివారం నంద్యాల జిల్లా పరిధిలోని ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె సమీపంలో భారీ వర్షాలు కారణంగా చెరువు నిండి రోడ్డు మీద నీటి ప్రవాహం ఎక్కువై వాగు మధ్యలో బస్సు ఆగిపోయింది. బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు, చిన్న పిల్లలు ఉన్నారు. ప్రయాణీకులు వెంటనే డయల్ 100 కు కాల్ చేయగా ఉయ్యాలవాడ ఎస్ఐ రామిరెడ్డి సమాచారం అందుకున్న వెంటనే తన సిబ్బందితో అక్కడికి వెళ్లి అందరినీ జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో సుమారు రెండు గంటల పాటు శ్రమించి ప్రయాణీకులను సురక్షితంగా బయటకు చేర్చి తరువాత క్రేన్ సహాయంతో బస్సును కూడా రోడ్డు మీదకు చేర్చారు. ప్రయాణికులు అందరూ పెను ప్రమాదం తప్పడంతో ఊపిరి పిల్చుకున్నారు. ఆలస్యం చేయకుండా ఫోన్ చేసిన వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకొని సహాయక చర్యలు చేపట్టిన ఉయ్యాలవాడ పోలీసు వారికి, చుట్టుపక్కల గ్రామస్తులందరికీ ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు..

# మొక్కల పెంపకం ద్వారా పర్యావరణం పరిరక్షణ

**మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 20,(ప్రజా రిపబ్లిక్):**స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున, ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సెప్టెంబర్ మాసంలో గ్రీన్ ఏపీ థీమ్ లో భాగంగా జిల్లాలో పచ్చదనం వెల్లి విరిసేలా మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక మొక్కను నాటాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్ తరాల వారికి శుభ్రమైన వాతావరణం కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు రోజువారీ దినచర్యలో భాగంగా వారి అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్లకు బదులుగా ప్రత్యామ్నాయ జ్యూట్/కాటన్ బ్యాగులు వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం కలెక్టరేట్ లో పచ్చదనం పెంపుదల కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పాల్గొన్న అందరి చేత స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఏఓ సుభాకర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం,పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

**- నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.**




**స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు, పచ్చదనం పెంపు, చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ జి విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం గోస్పాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం స్వచ్ఛత పట్ల చైతన్యంతో ముందుకు వస్తే రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడం సాధ్యమన్నారు. శుభ్రత కేవలం ప్రభుత్వ పథకం కాదని, ఇది ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్యమమని స్పష్టం చేశారు. చిన్న చిన్న చర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుందని, పాఠశాలలు, గ్రామీణ వీధులు, ప్రజాస్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత ప్రమాణం చేశారు అంతకు ముందు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో బ్యాంకు కలెక్టర్ పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచిన సీఎం చంద్రబాబు నాయుడు

**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 20, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శనివారం,రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు సీఎం చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పాడని,ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని,

ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వంపై రూ. 100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమం కోసం వెనుకడుగు వేయకూడదని అధికారుల సీఎం స్పష్టం చేశారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో కర్నూలు జిల్లా లో 45. 278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేశారని, ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధిపొందుతారన్నారు.

ఎన్నికల ముందు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయంగా ఇస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేయడం జరిగిందని, ఇందుకు రూ.3,700 కోట్లు ప్రభుత్వం రైతులకు ఖర్చు చేసిందన్నారు.మామిడి పంటకు కిలోకు రూ.4 చొప్పున రూ.260 కోట్లు ప్రభుత్వం జమ చేసింది.పొగాకు రైతుల నుంచి ప్రభుత్వమే 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేసిందని, ఇందుకు రూ.273 కోట్లు ఖర్చు అయిందని, కోకో గింజలకు కిలోకు రూ.50లు చెల్లించిందని, దీనికోసం రూ. 50 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బెర్రీ బోరర్ వ్యాప్తిని అరికట్టేందుకు కేజీ కాఫీ కి రూ. 50లు నష్టపరిహారం, ఏడాదికి రూ.5,000 ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలును ప్రారంభించిందని, అంతే కాకుండా హెక్టారుకు రూ.10 వేలు ఇచ్చేందుకు నిర్ణయం



తీసుకుందన్నారు. ఈ 15 నెలల్లో రైతులకు 90 శాతం డ్రిప్ అందించే పథకాన్ని పునరుద్ధరించిందని, భూసార పరీక్షలు ప్రారంభమై మ్యాట్రిషన్లు రైతులకు అందిస్తోందన్నారు.దాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బులు జమ చేస్తోందని, గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన రూ.1670 కోట్ల బకాయిలను కూడా సీఎం చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. యంత్ర పరికరాలను సబ్సిడీతో అందిస్తూ రైతులను అభివృద్ధి పథంలో నడిపినస్తుందని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందిస్తూ అండగా ప్రభుత్వం నిలబడిందన్నారు.ఉల్లి రైతుల పట్ల జగన్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహారించారని, జగన్ రెడ్డి వైసీపీ పాలనలో ఉల్లి ధరలు ఒక్కసారిగా కిలోకు రూ.1- 4 వరకూ పడిపోయి రైతులు రోట్టెక్కిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఆమె అన్నారు.

క్వింటా ఉల్లి ధర రూ.517 కు పడిపోయిందని, రైతులకు కూలీ ఖర్చులకు కూడా గిట్టుబాటు కాని దుస్థితిలోకి జగన్ రెడ్డి ప్రభుత్వం నెట్టేపిందన్నారు.ఎన్నికల సమయంలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తానంటు బీరాలు పలికి, ఏమి చెయ్యలేక మడం తిప్పాడన్నారు.మహారాష్ట్రలో ఉల్లి వేలం ఆపాలని రైతులు హెచ్చరిస్తే కూడా... జగన్ రెడ్డి కనీస మద్దతు ధర చెప్పకుండా ప్యాలెస్లో విలాపాల్లో మునిగిపోయాడే తప్ప రైతు గోడు పట్టించుకోలేదన్నారు.2018లో ఉల్లి ధరలు పతనం అయినప్పుడు 7,723 మంది రైతుల నుండి 2.77 లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రూ.7 కోట్లు చెల్లించి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమేనని,

2018లో 9,740 మంది రైతుల నుండి 3. 48 లక్షల క్వింటాలి కొనుగోలు చేసి రూ.6.45 కోట్లు రైతులకు అందించి ఆదుకుంది చంద్రబాబు ప్రభుత్వమేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గుర్తు చేశారు.కానీ జగన్ రెడ్డి పాలనలో 2020లో ఉల్లి ధరలు పడిపోయినప్పుడు క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి, ఒక్క రైతు దగ్గర సరైన విధంగా కొనుగోలు చేయకుండా పక్కన పడేశారని, కేవలం 250 మంది రైతుల నుండి రూ.75 లక్షలతో కొంత ఉల్లిని కొనుగోలు చేసి రైతులను పూర్తిగా నిరాశపరిచాడని విమరించారు.2019 నుంచి 2024 మధ్య కాలంలో అనేకసార్లు ఉల్లి ధరలు పతనమయ్యాయని,

ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య ఉల్లి ధరలు దాదాపు 40 శాతం వరకు

రైతుల కష్టాలను అర్థం చేసుకోని జగన్ రెడ్డి మాటలకే పరిమితమై నిలువునా రైతును ముంచిందనీ, కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తోందనీ, రైతు శ్రమకు గౌరవం ఇచ్చి, వారికి న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోందని, పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందనీ, వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పిస్తోందని, కూటమి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దూసుకుపోతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.

# మాదక ద్రవ్యాల పై అవగాహన ర్యాలీ

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**

ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదినం పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా శనివారం భారతీయ జనతా యువ మోర్చా అనంతపురం శాఖ ఆధ్వర్యంలో నగరం లో గంజాయి,డ్రగ్స్,మద్యపానం వంటి చెడు వ్యసనాలు భారిన పడకుండా యువతకు అవగాహన కల్పించేందుకు "నమో యువ రన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులు, యువతతో భారీ ఎత్తున ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రా రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర వివిధ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో నేటి యువతరం తెలిసి తెలియని వయసులో గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా యువత చిన్న వయసులోనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం వైపు నిత్యం పయనించాలని వారు



కోరారు. యువత ఆనందాల కోసం చెడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. అయితే ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం భారతదేశమని తెలియజేశారు. నేటి యువత కొత్త శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని, అతి చిన్న వయసులోనే ఒలంపిక్స్ లో దేశానికి మెడల్స్ తీసుకొస్తున్నటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎవరైనా మీకు తెలిసినటువంటి వారు గంజాయికి మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానిక అధికారులకు తెలియజేసే బాధ్యత నేటి యువతరం తీసుకోవాలని వారు కోరారు.ఈ




కార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, జోనల్ ఇంచార్జ్ సూర్యప్రకాష్, కార్యదర్శులు అశోక్ రెడ్డి,ఆంజనేయులు, నాయకులు ప్రతాప్ రెడ్డి, లలిత్ కుమార్ వెంకటేశ్వర్ రెడ్డి, దేవి రెడ్డి లక్ష్మీదేవి, యువ మోర్చా నాయకులు రాజశేఖర్ గౌడ్, తేజేశ్వర్ రెడ్డి, దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు పాము శెట్టి నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, మారుతి గోవింద్ ప్రసాద్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ , రాజేష్, చంద్ర, కొండారెడ్డి, పవన్, ఓబిరెడ్డి, ప్రదీప్, మనోహర్, శ్రీనాథ్, చంద్రకళ, ప్రత్యూష నాగేంద్ర, చక్రధర్ రంజిత్ నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ లోగోను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్20,(రిపబ్లిక్ న్యూస్):**విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో గెలివి వెంకటేశ్వర విద్యాలయం సిల్వర్ జూబ్లీ లోగోను కలెక్టర్ ఆవిష్కరించారు.లోగో ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రస్తుత తరానికి కావలసిన విలువలు, లక్ష్యసాధనకు ముఖ్య సూచనలను పంచి వాటిని అమలు చేయాలని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఎన్నికల పద్ధతిని విశేషంగా అభినందిస్తూ, సమాజానికి కావలసిన మంచి నాయకులను తీర్చిదిద్దడంలో ఇది గొప్ప అడుగు అని తెలిపారు. కలెక్టర్ లోగో రూపకల్పన వెనుక ఉన్న ఆలోచనను తెలుసుకుని, అందులో ప్రతిబింబించిన




భావాన్ని మెచ్చుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. పాఠశాల %SPL, ASPL% చూపిన ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి నాయకత్వ గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు స్ఫూర్తిదాయక నాయకులుగా మారాలని ప్రోత్సహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల కోసం నిర్వహించిన 'Roots to Wingsఅనే థీమ్తో ప్రత్యేక లోగో డిజైన్ పోటీలో ఉత్తమ లోగోను ఆవిష్కరిస్తూ పోటీలో పాల్గొన్నవారిని అభినందిస్తూ, పాఠశాలకు సిల్వర్ జూబిలీ సంవత్సర శుభారంభం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ విజయవంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డా. గెలివి సహదేవుడు, గెలివి రామక్రిష్ణ, గెలివి శరత్, పాఠశాల మేనేజ్మెంట్ నుండి గెలివి శ్రీకాంత్, వశిష్ఠ, శుభ శ్రీ, ప్రిన్సిపాల్ నోబుల్ మాథ్యూ, కోఆర్డినేటర్లు అమల, మౌనిక, వసంత్ కుమార్, ఉమైజా అఫియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

**ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులు -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో చదివి నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ప్రణయ్ బాబు, నితీష్ నాయక్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మెడిసిన్ పొందిన విద్యార్థులను అభినందిస్తూ ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహక చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ చిన్నటేకూరులోని ఏపీఆర్జేసీ స్కూల్లో 10వ తరగతి వరకు చదివి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీలో ఇంటర్ కోర్సుతో పాటు నీట్ కోచింగ్ ద్వారా మెడికల్ సీట్లు సాధించారన్నారు. ప్రణయ్ బాబుకు తిరుపతి %రూఎ% మెడికల్ కళాశాల, నితీష్ నాయక్కు అనంతపూర్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు పొందారన్నారు. మెడిసిన్ సీట్లు పొందిన విద్యార్థులు కళాశాలలో తోటి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులతో అన్యోన్యతతో మెలిసి,



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న క్లాసుల కోసం మెడిసిన్ పుస్తకాలు, అవసరమైన మెటీరియల్ కొరకు కలెక్టరేట్ రిజర్వ్ ఫండ్ నుండి ఒక్కొక్కరికి



లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక చెక్కులను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఐ. శ్రీదేవి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఫిజిక్స్ లెక్చరర్ ఉమామహేశ్వరప్ప విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com